విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గాంధీజీ జయంతి రోజే దొడ్డి దారిలో మద్యం విక్రయాలు

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: గాంధీజీ జయంతి రోజు బుచ్చిరెడ్డిపాలెం మండలంలో మద్యం విక్ర యా లు జోరుగా సాగాయి అహింస ను ఆయుధంగా చేసు కొని స్వేచ్ఛ స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం మద్యం మాంసం విక్రయాలపై విధించిన నిషేధం వీధి బాగోతంగా వీధి వినోదంగా మారిందంటే సభ్య సమాజం తలదిం చుకోక తప్పదు మహాత్మా గాంధీ జయంతి రోజున గ్రామ గ్రామాలలో మద్యం మాంస విక్రయాలు యదేచ్ఛగా సాగాయి మండలంలోని రేబాల దామరమడుగు గ్రామాలలో బుచ్చి నగర పంచాయతీలు చికెన్ మటన్ మాంస విక్రయాలు అడ్డు అదుపు లేకుండా పోయింది హెూటళ్లకు ఆర్డర్ల దృష్టి చికెన్ మటన్ విక్రయాలు చేస్తున్నామని వ్యాపారులు బహిరంగంగా చెబుతూ కొనసాగించారు నియంత్రించాల్సిన నగర పంచాయతీ అధికారులు అలాగే గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా పోయారు మద్యం షాపులకు ఆదివారం అధికారులు ఫీల్ వేసినప్పటికీ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బ ంది అధిక ధరలకు బెల్ట్ షాపులకు ఆదివారం రాత్రి భారీగా విక్రయించారు దీంతో ఎక్కడపడితే అక్కడ మద్యం భారీరేట్లకు అమ్మేశారు పెనుబల్లి జొన్నవాడ రామచంద్రపురం పల్లాపల్లి మిన గల్లు గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు సాగాయి తనిఖీలు చేయాల్సిన అధికారులు ఎక్సైజ్ అధికారులు మౌనంగా ఉండడంతోనే ఎమ్మకాల కొనసాగాయి గ్రామా గ్రామాలలో ఉన్న కొందరు వ్యక్తులు ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసిన పట్టించుకోవడంలేదని గ్రామంలోని ప్రజలు వాపోయారు ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాలలో ఉన్న బెల్షాపులను తొలగించాలని కోరుతున్నారు.

22వ డివిజన్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 22వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లెపర్సీ హాస్పిటల్ లోని వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లో మంగళవారం జరిగింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలసి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, కమిషనర్ లతో ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలందరూ తప్పకుండా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మూల విజయభాస్కర్ రెడ్డి ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి మొయిల్లా గౌరీ, తాళ్లూరి అవినాష్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఏంబేటి ఏసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిళ్ళా సురేష్ రెడ్డి, క్లస్టర్స్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి, డివిజన్ ఇన్చార్జ్లు యాకసిరి శరత్చంద్ర, కువ్వా కొల్లు బాబ్జీ యాదవ్, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, షేక్ నవాబ్ జాన్, మల్లికార్జున్ రెడ్డి, నగర పాలక సంస్థ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు

చంద్రబాబుకు బెయిల్ రావాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు 48వ డివిజన్ మీరామొహిద్దీన్ దర్గాలో మైనార్టీ టీడీపీ శ్రేణుల ప్రత్యేక ప్రార్థనలు అరాచకపాలన చేస్తున్న వైసీపీకి చరమగీతం పాడే సమయం ఆసన్న మైందన్న మైనార్టీ టీడీపీ నేతలుఎవరెన్ని తప్పుడు కేసులు పెట్టినా చివరాఖరకు న్యాయమే గెలుస్తుందని. అక్రమంగా అరెస్ట్ అయిన చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంగా విడుదల అవుతారని టీడీపీ నాయకులు అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనలతో మంగళ వారం నెల్లూరు నగరంలోని 48వ డివిజన్లో ఉన్న మీరామొహిద్దీన్ దర్గాలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చంద్రబాబుకు బెయిల్ రావాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర పార్టీ మైనార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ నౌషాద్,48 బూత్ కన్వీనర్ జాఫర్ ఆధ్వర్యంలో 1500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ మైనార్టీ ప్రెసిడెంట్ మొహిద్దిన్, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హయత్, జాఫర్ మోద్దీన్, మాట్లాడుతూ ఎలాంటి అవినీతి చేయకపోయినా అన్యాయంగా చంద్రబాబునాయుడును వైసీపీ ప్రభుత్వం జైలులో వేయించిందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్, మాజీ మంత్రి పొంగూరు నారాయణలపై వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయ కేసులు ,కుట్రలను అల్లా తొలగించాలని ప్రార్థించామని చెప్పారు. వైసీపీ అరాచకపాలనతో చేస్తున్న వికృతచేష్టలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టీడీపీ మైనార్టీ ప్రెసిడెంట్ మొహిద్దిన్, రాష్ట్ర టీడీపీ మైనార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ నౌషాద్, 48 బూత్ టీడీపీ కన్వీనర్ జాఫర్, రాష్ట్ర టీడీపీ మైనార్టీ అధికార ప్రతినిధి హయత్, వార్డు అధ్యక్షుడు పెంచలయ్య, మైనార్టీ నాయకులు నూర్ ఖాన్, జాఫర్ ముదిన్, అలీ, ఉస్మాన్, హజరత్ నాయుడు,టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విరువూరు సచివాలయంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలంలోని విరువూరు సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ షేక్ సుభాని.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో 103 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అసైన్మెంట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు ఇతరత్రా రెవెన్యూ సమస్యలు ఉన్న మండల తాసిల్దార్ కార్యాలయంలో తెలియపరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పిడుగు ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సైకిల్ స్టాండ్ నిర్మాణం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఉలవపాడు మండల పరిధి లోని పెద్ద పట్టపుపాలెం హైస్కూల్ నందు దాతల సహకారంతో సుమారు 25వేల రూపాయల వ్యయంతో విద్యార్థుల సౌకర్యార్థం సైకిల్ స్టాండ్ నిర్మించడం జరిగింది. స్థానిక నాయకులు గ్రామ సర్పంచ్ , పాఠశాల కమిటీ చైర్మన్ వాయల శ్రీను మరియు మరికొందరి ఆర్థిక సహకారంతో సైకిల్ స్టాండ్ ను నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీం భాష దాతలను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం మరువ లేనిదని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు ,దాతలు ముందుకు రావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

---- మంత్రి కాకాణి ----

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వెంకటాచలం మండలం నిడిగుంటపాలెం జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ ను పరిశీలించిన మంత్రి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. పేదవాడు ధనవంతుడితో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిది అయితే సుమారు మూడు వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి పేదవాడికి మరింత ఆరోగ్యం భద్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఆనందంగా ఉంటాయని, ప్రతి కుటుంబంలో కూడా ఆనందం నింపడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని మంత్రి వివరించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఏం అవసరమో ఆలోచన చేస్తూ, ఇంటి గడప దాటి బయటకు రాకుండా అసాధారణ నిర్ణయాలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైద్యాన్ని కూడా పేదల గడప వద్దకే తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు, మందులు అందించనున్నట్లు చెప్పారు. భారతదేశంలో ఎక్కడా కూడా ఇలాంటి కార్యక్రమాలు లేవని, ఒక్క మన రాష్ట్రంలోనే ప్రజలకు మంచి చేయాలని ఆలోచన చేస్తూ గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ పెంచలయ్య, డిఎల్డిఓ వసుమతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రేబాలలో గాంధీ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: రేబాల గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్.భాగ్యలక్ష్మి. ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని. సచివాలయ ఆవరణమునందు. మహాత్మా గాంధీ విగ్రహమును మరియు. అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిం చడం జరిగినది.మాజీ సర్పంచ్. బొబ్బ శంకర్ రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు. శశిధర్ రెడ్డి . దాతృత్వంతో ఏర్పా టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు. వవ్వేరు బ్యాంక్ చైర్మన్ ఎర్రవరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఎంపీపీ శ్రీనివాసరావు శివరామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి సతీష్ రెడ్డి హరిప్రసాద రెడ్డి నిరంజన్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆపస్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) మండల నూతన కార్యవర్గాన్ని బుచ్చిరెడ్డిపాలెంలోని ఆపస్ కార్యాలయంలో మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా ఎం రవి, అధ్యక్షుడిగా కే.హజరత్, ప్రధాన కార్యదర్శిగా పి. మల్లికార్జున, సంఘటనా కార్యదర్శిగా వి.రామకృష్ణారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా పి వెంగయ్య, మహిళా కార్యదర్శిగా బీ.వీ.ఉదయశ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలు, దేశభక్తి, క్రమశిక్షణ, వ్యక్తిత్వాన్ని పెంపొందించడంలో ఆపస్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేకే రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి ఎస్. చంద్ర మౌళి, ఆర్థిక కార్యదర్శి మణికందాచారి, పబ్బు రవి, వి రవికుమార్, జే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాపూరు ఆర్టీసి డిపో నందు కార్మిక ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలి: ఎస్డబ్ల్యూఎఫ్

విశాలాంధ్ర - రాపూరు: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 03 వ తేదీ మంగళ వారం ఆర్టీ సి రాపూరు డిపో లో స్టాఫ్ మరియు వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్)సిఐటియు గేటు ని రసన కార్యక్రమం రాపూరు డి పో లో స్థానిక సమస్యల మీద అనగా ఇంక్రిమెంట్ లు 70,71 సర్క్యులర్ మార్పు , లీవులు, డివియేషన్ లు ఇవ్వటం లేదు. సర్వీస్ లు చేర్పులు,మార్పులు చేస్తూ ,1/2019 సర్క్యులర్ యదావిధిగా అమలుపరచలని పై నిరసన కార్యక్రమంలో డిపో సెక్రెటరీ మురళి,వెంక టేశ్వర్లు, సుబ్బయ్య, అంకయ్య, ప్రసాద్, మరియు ఇతర ఉద్యోగులు అ ధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని,జయప్రదం చేయ డం జరిగింది.

నేడు టీడీపీ, జనసేన, సీపీఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన

---- టీడీపీ అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉమ్మడినెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ, సిపిఐ, జనసేనల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ చేపట్టనున్నట్లు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ యొక్క ర్యాలీ. 4వతేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గాంధీ మహాత్ముని విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న అనంతరం బాపుకు చెబుతాం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ర్యాలీలో ప్రజాస్వామ్యవాదులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా అఖిల పక్ష పార్టీల నాయకులు, టిడిపి, ఎన్టీఆర్, చంద్రబాబు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని, పార్టీలకి అతీతంగా అందరూ పాల్గొని అక్రమ అరెస్టుఖండించాలనిపిలుపునిచ్చారు.

సైదాదుపల్లిలో జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని సచివాలయం 2 సైదాదు పల్లి గ్రామ ములో సచివాలయంలో జగనన్న అరోగ్య సురక్షా క్యాంప్ మంగళవారం రాపూరు మండ ల పరిషత్ అభివృద్ధి అధికారి అప్పాజీ అద్వార్యాన వెపి నాపి అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్య దర్మేంద్ర ప్రత్యక్ష పర్వే క్షణలో డాక్టర్ లు, సిబ్బంది తో రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటి వద్దకే వైద్యంకార్యక్రమంలో సైదాదుపల్లిసచివాలయం 2 లో మంగళ వారం నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గోన్న రాపూరు మండల వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు నల్లవవేంకటరమణారెడ్డి, రాపూరు మండల జెసి ఎస్ ఇం చార్జీ దందోలు లక్ష్మీనా రాయణ రెడ్డ,బత్తిన కృష్ణారెడ్డి, బొమ్మిరెడ్డి రమణారెడ్డి, బత్తిన సంజీవ్ రెడ్డి,రాపూరు మేజర్ పంచాయ తీ సర్పంచ్ భూపతి జయమ్మ, పాల్గోన్న కార్యక్రమములో నల్ల వడ్ల,దందోలు మాట్లాడుతురాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించి అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందిం చాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మ కంగా చేపడు తున్న ఇంటి ంటికి డాక్టర్, ఇంటివద్దే వైద్యంజగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమములో వైఎస్ ఆర్ సిపినాయకులు భూపతి జయరామయ్య, రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,సచివాలయంసిబ్బంది,డాక్టర్లు,ఏఎన్ఎంలు,అంశావర్కర్లు, వైద్యసిబ్బంది,సచివాల యం పరిధిలోని ప్రజలు,పాల్గోన్నారు.

ఎన్ ఎస్ ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీతను అభినందించిన మంత్రి డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కుమారి పెళ్లకూరు సాత్వికను రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జంగాల కండ్రిగ అనే మారుమూల గ్రామం నుంచి రాష్ట్రపతి దర్బార్లో దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపతి మర్మ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా గొప్ప విషయం అని. అందులో మన జిల్లా అమ్మాయి అవ్వటం చాలా గర్వకారణమని కొనియాడారు. కుమారి పెళ్లికూరు సాత్వికను జిల్లా యువతీ యువకులందరూ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఈ జిల్లాకు మరింత గుర్తింపు తీసుకొని రావాలని కోరారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎం సుందరవల్లిని, రిజిస్ట్రార్ ఆచార్య పి రామ చంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లంను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి పోల్ రెడ్డి చిన్నపరెడ్డి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు లింగసముద్రంలో జగనన్నకు చెబుదాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు::ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంమండలస్థాయిలోనిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు లింగ సముద్రం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని ఆయన కోరారు. లింగ సముద్రం మండలం లోని ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కొరారు.

ఉపాధికూలీలు కొలతలు ప్రకారం పనిచేస్తేనే రోజుకు సరిపడా వేతనం: డ్వామా పీడి

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో ఎం, ఐ, ట్యాంక్ (చెరువు కట్ట) వద్ద జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను మంగళవారం,పి.డి డ్వామా డి, వెంకట రావు పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు సరిపడా వేతనం 272 రూపాయలు వర్తిస్తుందని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం పనిచేయాలని, అదేవిధంగా 100 రోజుల పనికి గాను 27,200/- వేతనం పొందుతారని, తక్కువ కొలతలతో పని చేస్తే కూలీ రూపం లో నష్టం పోతారని ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 లోపు పనులను పూర్తిచేసుకోవాలని ఆయన కూలీలకు సూచించారు. ఆయన వెంట ఈ.సీ, మల్లికార్జున్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డి,రవీంద్ర నందవరం ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, గాలిబోయిన రామ్మోహన్, ఉపాధి కూలీలు ఉన్నారు.

చంద్రబాబుతో నేను విన్నూత్న నిరసన

విశాలాంధ్ర - రాపూరు : గాంధీ జయంతి సందర్భంగా బాబుకి న్యాయం జరగాలని చం ద్రబాబు నాయుడు సతీ మణి భువనేశ్వరి ఆదేశాల మేరకు సోమవిరం ఏడు గంటలకు ప్రతి ఇంట్లో కరెంటును ఆపి క్యాండిల్ లతో ముస్లిం మైనారిటీ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ ఆధ్వర్యంలో చంద్రబాబుతో నేను అనే వినూత్వ కార్యక్రమం క్యాండిల్సను వెలిగించి చీకట్లో నిరసన తెలియజేశారు జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడుముక్తార్, రాపూరు పట్టణ అధ్యక్షులు డాక్టర్ గజరా వేణుగోపాల్ తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్, పట్టణ తెలుగు యువతఅధ్యక్షులు సికిందర్ మైనార్టీ నాయకులు బూత్ కన్వీనర్ అంజత్, షేక్ లతీఫ్ నూరు, సుభాని పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మైనారిటీ మహిళ సోదరీ మణులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో లైట్లు ఆర్పి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

రామరాజ్యం కావాలంటే 2024ఎన్నికల్లో టిడిపికి ఓటేయండి

---- సుపరిపాలనలో నెంబర్ 1 ఎన్టీఆర్, ఆ తర్వాత చంద్రబాబు ----

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21వ రోజుకు చేరాయి. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన దీక్షల్లో మాదిగ సోదర సోదరీ మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమాల పాలనకు స్వర్గీయ నందమూరి తారకరామారావు బీజం వేశారని, తర్వాత చంద్రబాబు నాయుడు ఆ వారసత్వాన్ని కొనసాగి స్తున్నారన్నారు. మాదిగల కోసం ప్రత్యేకంగా కాలనీల నిర్మా ణం, బలహీన వర్గాల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, భూముల పంపిణీ, మహిళలకు సమాన హక్కులు లాంటి అనేక పథకాలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, ప్రతి కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణం, భారీగా పక్కా ఇళ్ల నిర్మాణం, దళితులకు విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఏర్పాటు లాంటి పథకాలతో చంద్రబాబు ప్రజాభిమానం పొందారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఊరికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో, వాగులు వంకల్లో ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీల వల్ల ఎవరికీ ఉపయోగం లేదన్నారు. అక్కడ మట్టితో చదును చేయడం, నాసిరకం నిర్మాణాలతో వైసీపీ నేతలు జేబులు నిండిపోయాయని నాగేశ్వర రావు ఆరోపించారు. కరోనా సమ యంలో మాస్కులు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ను పొట్టన పెట్టుకున్నారని, ఈ నాలుగేళ్లలో ఎంతోమంది దళితులు హత్యకు గుర య్యారని నాగేశ్వ రరావు తెలిపారు. ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్య పాన నిషేధం అని ఊదం గొట్టిన జగన్, ఇప్పుడు పల్లెల్లో జోరుగా బెల్ట్ షాపులు, కల్తీ మద్యం విక్రయాలతో తాళిబొట్లు తెంచుతు న్నారని ఆగ్రహంవ్యక్తంచేశారు. కందుకూరు నియోజకవర్గంలో దళితు లను ఓటు బ్యాంకుగా చూడటం తప్ప, వారికి రాజకీయ అవకా శాలు కల్పించడం స్థానిక ఎమ్మెల్యే కు ఎంత మాత్రం ఇష్టం లేదని, ఈ విషయాన్నినియోజకవర్గంలో దళితసోదరులు గమనిం చాలనికోరారు. ప్రజలకు ఎంతో మేలు చేసిన చంద్రబాబునాయుడు గారికి ఇలాం టి సమయంలో ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని నాగేశ్వరరావు కోరారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో, ప్రభు త్వ పథకాల అమలులో దళితులకు అత్యధిక ప్రాధాన్యత ఉండేలా తాను బాధ్యత తీసుకుంటానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. జగన్ రౌడీ రాజ్యం నశించి, మళ్లీ రామరాజ్యం రావాలంటే తెలుగు దేశం పార్టీకి మద్దతు పలకాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనర సింహం, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యని ర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ క్రిస్టియన్స్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, వలేటివారిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్ , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్య క్షులు అక్కిలి గుంట ప్రకాశం , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధి కార ప్రతినిధి అంగులూరి చినకొండయ్య , కందుకూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర , ఉచ్చు లూరి సుకుమార్ , పూండ్ల పెంచలయ్య , ఉలవపాడు మండల ఎస్సీ అధ్యక్షులు రావినూతల రమేష్ , జాన్ వెస్లీ, లింగసముద్రం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి ముసలయ్య నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధుబాబు, ముచ్చు వేణు, షేక్ సలాం, చుండూరి శ్రీను, మహిళా నాయకులు నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి అల్లం సుమతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ఏస్తేరమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల అత్యుత్సాహం

విశాలాంధ్ర - కావలి : మున్సిపల్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అయినవారికి ఆకులు కాని వారికి కంచాలు అన్న తీరుగా కావలి మున్సిపల్ అధికారుల తీరు ఉందని పలువురు విమర్శిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం నాయకుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పట్టణంలో భారీ స్థాయిలో అతికించిన బాబుతో నేను వాల్ పోస్టర్లను మున్సిపల్ సిబ్బంది మంగళవారం చించివేశారు. గతంలో ఏ పోస్టర్ ను తొలగించని మున్సిపల్ అధికారులు పొద్దుపొడవకముందే వాటిని చింపివేశారు. ప్రతిపక్షాలు పోస్టర్లు వేస్తే మున్సిపల్ అధికారులకు కడుపు మంట ఎందుకని, వార్డులో నీటి సమస్యలు తీర్చమంటే స్పందించని మున్సిపల్ అధికారులు వాల్ పోస్టర్లపై ప్రతాపం మాత్రం చూపిస్తారా? అని విమర్శలు గుప్పించారు. పట్టణ సుందరీకరణ దెబ్బతింటుందని అధికారులు చెప్పుకొస్తున్నారు. అయితే పట్టణంలో నాలుగేళ్లుగా సుందరీకరణ ఎంత అద్భుతంగా ఉందో అందరికీ తెలుసునని, ట్రంక్ రోడ్డులోకి అందమైన పందులు ఎంత కనువిందు చేస్తున్నాయో!ఎండిపోయిన చెట్లు ఎంత పచ్చగా కానొస్తున్నాయో! డివైడర్ పై గ్రిల్స్ విరిగిపోకుండా ఎంత గట్టిగా ఉన్నాయో! వర్షాకాలం వస్తే ట్రంక్ రోడ్డుపైకి మురుగు నీరు రాకుండా పట్టణ ప్రజలకు ఎంత బాగుగా చేశారో! డివైడర్ పై నిత్యం అందమైన పువ్వులు ఎంత ఆకర్షిస్తున్నాయో! రాత్రిళ్ళు సెంట్రల్ లైటింగ్ కాంతులు అసలు ఆగడం లేదు! ట్రంక్ రోడ్డు విస్తరణ జరిగి అమెరికా రోడ్డును తలపిస్తుంది! కావలి పట్టణ ప్రజలు ఇంతకన్నా సుందరీకరణ తట్టుకోలేక పోతున్నామని కావలి ఎమ్మెల్యేను, మున్సిపల్ అధికారులను ఎంత మెచ్చుకుంటున్నారో.. అంటూ విమర్శల జల్లును పట్టణ ప్రజలు కురిపిస్తున్నారు. మున్సిపల్ సిబ్బందికి మరి ఇతర ఏ పని లేనట్లు వారి చేత ఉదయాన్నే పోస్టర్స్ ను చింపించడం పట్ల ప్రతిపక్ష నేతలు, స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ఒక మంచి వర్షం వస్తే నాని చిరిగిపోయే పోస్టర్స్‌కుఇంతలాకష్టపడిచింపించడంచూసిపట్టణప్రజలు నవ్వుకున్నారు.

ఖైదీలు పరివర్తన చెంది నేర ప్రవృత్తికి దూరంగా వుండాలి

విశాలాంధ్ర - కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, సబ్ జైల్ సంయుక్తంగా సోమవారం స్థానిక సబ్ జైలులో గాంధీ జయంతి వేడుకలు, ఖైదీల సంక్షేమ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మొదట గాంధీ చితపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సబ్ జైల్ సూపరింటెండెంట్ కె.చిన్న సుబ్బయ్య , డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ తప్పులు చేసి జైలుకు వచ్చి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, పరివర్తన చెంది, జైలు నుండి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో సమాజంలో కలిసిపోయి ఉన్నత జీవితం గడపాలని అన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కావలి: రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ, ప్రప్రథమ భారతీయ రెడ్ క్రాస్ వాలంటీర్ మహాత్మా గాంధీ అని అన్నారు. 1899 నుండి 1901 వరకు జరిగిన బోయర్ యుద్ధంలో మహాత్మా గాంధీ భారతీయులతో ఏర్పడిన రెడ్ క్రాస్ వాలంటీర్ల బృందానికి నాయకత్వం వహించి, యుద్ధ క్షతగాత్రులకు సేవలందించారని పేర్కొన్నారు. అందుకుగాను అయన ప్రథమ చికిత్సలో శిక్షణ పొందరని వివరించారు. అందువలన మహాత్మా గాంధీని ప్రప్రథమ రెడ్ క్రాస్ వాలంటీర్ గా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, బుర్లా రఘుకుమార్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కె హరినారపరెడ్డి, కె వి కృష్ణారెడ్డి, పి లోకేశ్వరరెడ్డి, టి నవీన్ కుమార్, జనార్ధన్ రెడ్డి, మధుసూర్య, సాయి కుమార్, జమున, బి యస్ ప్రసాద్, శేషమ్మ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

సమయ సద్వినియోగమే గాంధీకి సరైన నివాళి

విశాలాంధ్ర - కావలి: ప్రతీ క్షణాన్ని మంచి విషయాలకు సద్వినియోగ పరచడమే గాంధీజీ కి సరైన నివాళి అని విశ్రాంత జిల్లా జడ్జి, తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్ అధ్యక్షలు నేరెళ్ల మాల్యాద్రి పేర్కొన్నారు. స్వగ్రామానికి వచ్చిన అయన రెడ్ క్రాస్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ చేతబట్టి, సామజిక మాధ్యంలో గంటల తరబడి గడపడం భావ్యం కాదని పేర్కొన్నారు. ప్రతీ సెకండ్ ను వృధా చేయకుండా, కటుంబ లేదా సమాజ అభివృద్ధికి కేటాయించడమే గాంధీజీకి మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అయనతో జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింగంశెట్టి కోటేశ్వరరావు, విశ్రాంత విక్రమసింహ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ పి వెంకటరావు, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ ఏ వి హనుమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధి వైసిపి లక్ష్యం: మంత్రి కాకాని

విశాలాంధ్ర -మనుబోలు: గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ మనుబోలు గ్రామం పుట్టినప్పటినుంచి ఏ శాసనసభ్యుడు 12 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేయలేదని తన హయాంలో చేశామని పేర్కొన్నారు. అన్ని విధాల అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడం వినూత్న కార్యక్రమమైన జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు ప్రజల సొమ్ము దోచుకుని జైల్లో ఉంటే సర్వేపల్లి నియోజకవర్గం లో ఒక్క శాతం ప్రజలు కూడా టిడిపి చేస్తున్న కార్యక్రమాలకు రావడంలేదని విమర్శించారు. దీంతో తెలుగుదేశం పార్టీ ప్రజలు రావడానికి ప్యాకేజీలు ప్రకటిస్తు న్నారని విమర్శించారు .ఇటీవల విక్రమ సింహపురి లో ఆదిశంకర కాలేజీల్లో టిడిపి నాయకులు డ్రామాలు ఆడారని దుయ్యబట్టారు. కనీసం టిడిపి నిరసనలకు జనాలు కరువయ్యారని విమర్శించారు.చంద్రబాబు అవినీతికి పాల్ప డి కూడా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి పై న్యాయ వ్యవస్థ పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం లో సోమిరెడ్డి హయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విమర్శించారు.తన హయాంలో అభివృద్ధి ఏమిటని చేసి చూపించాం అన్నారు. ప్రజలు ఎవరి హయంలో అభివృద్ధి జరిగిందో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. మనుబోలు మండలంలో ఇనాం విలేజ్ గా ఉన్న కుడితిపల్లిని సెటిల్మెంట్ విలేజ్‌గా తన హయాంలో మార్చామన్నారు. ఇనాం భూములు పోరంబోకు భూములు చుక్కల భూములకు సంబం ధించి మరో రెండు నెలల్లో రైతులకు సంపూర్ణ భూహ క్కుపట్టాదారు పుస్తకం అందజేయ బోతున్నామని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో మిగిలిన అభివృద్ధి పనులు రాబోయే రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ వజ్రమ్మ, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ కంచి పద్మమ్మ, మనుబోలు ఉప సర్పంచ్ జే సి ఎస్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ,దాసరి భాస్కర్ గౌడ్,ఏడం మల్లికార్జున్ రెడ్డి, ముంగర రవీంద్ర రెడ్డి ,ముంగర విజయభాస్కర్ రెడ్డి, నవకోటి సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్,మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో మెడల్ సాధించిన శ్రీ చైతన్య విద్యార్థి

విశాలాంధ్ర - కావలి: శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మీనంగారి నవదీప్ గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి అండర్ 18 విభాగం హేమర్ త్రో లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో అభినందన సభని నిర్వహించి విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి వెంకటేశ్వర్లు ని ఘనంగా అభినందించారు. ఈ మెడల్ సాధనకు పాఠశాల స్థాయి నుంచి కృషి చేసినటువంటి ఫిజికల్ డైరెక్టర్ కే.జీవన్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, డైరెక్టర్స్ పి.వి.ఎస్.ప్రసాద్, ఎం కొండయ్య, కళాశాల గౌరవ సలహాదారులు నందనవనం మధుసూదన్, కళాశాల ప్రిన్సిపాల్ టీవీ లుకోదర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర - కావలి: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం బాపూజీ నగర్లోని కమ్యూనిటీ సెంటర్ నందు మంగళవారం 30 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ సభ్యులు బుర్లా.రఘుకుమార్ రెడ్డి, యమ్ అజీత్ బాబు, గంధం ప్రసన్నాంజనేయులు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, సంస్థ వాలేంటీర్ మువ్వల దుర్గారావు పాల్గొని మొక్కలు నాటారు.

పేదలకు అన్నదానం



విశాలాంధ్ర - కావలి: ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు, ఒకటిన్నర సంవత్సరం నుండి కావలి పట్టణంలో పవనన్న అన్నంబండి ద్వారా జనసేన నేత సిద్దు ప్రతిరోజు వందలమంది పేదల ఆకలి తీరుస్తున్నాడు. కావలి పరిసర ప్రాంత గ్రామాల నుండి వైద్యం కోసం కావలి ప్రభుత్వ హాస్పిటల్ దగ్గరకు వస్తున్న అవ్వాతాతలకు, వృద్ధులకు, వికలాంగులకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు, ఉపాధి కూలీలకు అడిగి అడిగి భోజనం పెడుతూ వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నారు. పేదల ఆకలి తీరుస్తున్న సిద్దును పట్టణ ప్రజలతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు కూడా కొనియాడుతున్నారు.

మంత్రి కాకానితో ఎమ్మెల్యే కిలివేటి భేటి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో సూళ్లూరు పేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. పలు రాజకీయ అంశాలను వారు చర్చించారు.

గుడ్డుపల్లి కాలువ పరిశీలన

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగరంలోని 4,11,12,15 వార్డుల్లో ప్రవహించే గుడుపల్లి కాలువ లో పూడికలు ఎక్కువ కావడంతో సమస్యను చైర్ పర్సన్ మోర్ల సుప్ర జా మురళి దృష్టికి కౌన్సిలర్లు తీసుకెళ్లారు. చైర్ పర్సన్ సూచనల మేరకు నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గుడిపల్లి కాలువలను పరిశీలించారు. గుడిపల్లి కాలువలో ఉన్న పూడికను త్వరలోనే తీస్తామని ఆయన వెల్లడించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ ఐటిఐ కాలేజీ నందు మిగిలి ఉన్న సీట్లకు ఐదో విడత దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ , కందుకూరు నందు 2023-2024 సంవ త్సరమునకు గాను ఐదో విడత మిగిలిన ఖాళీ సీట్లకు పవేశాల కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానించడమైనదని శ్రీ .జె . హెచ్.హర్షవర్ధన్, ప్రిన్సిపల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ , కందుకూరు వారు ప్రకటన లో తెలియ జేశారు .యస్ .యస్ సి మరియు ఆ పై అర్హత కలిగిన అభ్యర్థిని ,అభ్యర్థులు %www. iti.ap.gov.in% అనే వెబ్ సైట్ ద్వారా తేది:07. 10.2023 సాయంత్రం 6:00 గం:లోపు రిజిస్ట్రేషన్ చేసుకొని అనంతరం అప్లికేషన్ ఫామ్‌ను ప్రింట్ తీసుకొని భద్రపరుచుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని పక్షములో తేది: 07.10.2023 సాయంత్రం 3:00 గం.ల లోపు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ , కందుకూరుకు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించగలరని ఈ ప్రకటన లో తెలియజేయడమైనది. అనంతరం తేదీ. 08.10.2023 12.00 గం.ల లోపు మీ ఒరిజినల్ సర్టిఫికేట్స్ తీసుకొని వచ్చి ధృవీకరించుకోవలెను. తేది: 09.10.2023 ఉదయం 10:00 గం.లకు కింద పేర్కొన్న ట్రేడుల లో కౌన్సిలింగ్ జరుగుతుంది. కావున విద్యార్ధిని విద్యార్థునులు మీ ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు రిజిస్ట్రేషన్ కాఫీ తీసుకొని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, కందుకూరుకి హాజరు కాగలరని తెలియజేయడమైనది.

పాలవల్లికి అభినందనలు తెలిపిన వైసిపి నేతలు

విశాలాంధ్ర - జలదంకి : వైఎస్సార్సీపీ జలదంకి నూతన మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి నియామకం జరిగిందనే విషయం తెలుసుకున్న ఆ పార్టీ నేతలు పాలవల్లిని శాలువాలు పూల దండలు తో సన్మానించి అభినందనలు తెలియజేశారు. మంగళవారం కృష్ణాపాడు, సోమవరప్పడు నుంచి పలువురు అన్నవరం గ్రామానికి వెళ్ళి మాలకొం డారెడ్డిని కలిశారు.అన్నవరం సచివాలంలో సచివాలయం సిబ్బంది, సర్పంచ్ తదితరులు మాలకొండారెడ్డి ని సన్మానించారు. పాలవల్లిని సన్మానించిన వారిలో గుమ్మిడి రమేష్,బోయాల్పాడు గ్రామ 3వవార్డ్ మెంబర్ వేమిరెడ్డి శ్రీనివాసులు,పెనుమాల రవి,కృష్ణాపాడు నేతలు పద్మనాభరెడ్డి,గోపాలరెడ్డిలు ఉన్నారు.

విద్యుత్‌శాఖ అభివృద్ధి పనులకు శ్రీకారం

----- పట్టణ ట్రాన్స్కో డిఈ రాఘవేంద్రరావు -----

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు: మండల పరిధిలోని కోవూరు లో 111 నూతన విద్యుత్ స్తంభాలకుగాను 70విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ కో అధికారులు ఏర్పాటు చేశా రు. మహాదేవపురం పీడరు పరిధిలో 70 నూతన విద్యుత్ స్తంభాలకు గాను 13 విద్యుత్తు స్తం భాలు, మాచవరం లో 36, మోపాడు 13 నూతన స్తంభాలను గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రీ కారం చుట్టారు. జనార్ధనకాలనీ, క్లబ్ రోడ్, కోటారెడ్డి నగర్ వెనుక వెనక వైపున తదితర ప్రాంతాలలో ఇనుప స్తంభాలను తొలగించారు. జనార్ధన కాలనీలో లోవోల్టేజ్ నివారణకు చర్యలలో భాగంగా సాయిబాబా ఆలయం సమీపములో ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడానికి సిమెంటు దిమ్మెను నిర్మించారు. మున్సి పాలిటీ పరిధిలోని వాణీనగర్, సాయి నగర్, విక్కిరాలు పేట రోడ్డు తదితర ప్రాంతాలలో100 కే వి నూతన ట్రాన్స్ ఫార్మర్ లను మెరుగైన విద్యుత్ సేవలను అందించడానికి ప్రణాళికలను రూపొందించామని, ట్రాన్స్కో ఉన్నత అధికారుల సూచనలు, సలహాలు మేరకు కందుకూరు పట్టణం, కందుకూరు మండలాలలో రూపొందించామని అన్నారు...

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం: ఎంపీపీ

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని కార్పొరేట్ తరహా వైద్యం పల్లెల్లో అందించడం సంతోషకరమని అందరూ ఉపయోగించుకోవాలని ఏ ఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బి పద్మజా రెడ్డి తెలిపారు. మండలంలోని జమ్మవరం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఎలాంటి రుసుము లేకుండా వైద్యం అందించాలన్న సదుద్దేశంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వెయ్యికి పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి సేవ చేస్తున్నారని తెలిపారు. జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంత ముందుచూపుతో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజల్లోకి తీసుకు వెళుతున్నారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణారావు ఎంపీడీవో ఏం భాస్కర్, వైద్యాధికారులు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.
సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల దరికి చేరవేసే వారధులు సారధులే

మీ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించండి

------ చంద్రబాబుకు మద్దతు తెలపండి ------

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బాబుతో నేను కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలో 3వరోజు నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచారు. పామూరు బస్టాండు నుంచి 26వ వార్డు కేసరిగుంట కాలనీ వరకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ఆందోళనగా మారిందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని, యువతను డ్రగ్స్, గంజాయికి బానిసలుగా మార్చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఎంతో కష్టపడి సాఫ్ట్వేర్ కంపెనీలు, ఇతర పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చారని స్థానికులకు వివరించారు. వాటి వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు, కార్మికులకు చేతినిండా పని దొరికిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ కక్షతో చంద్రబాబు గారిని జైలు పాలు చేశారని, ఎలాంటి ఆధారాలు లేకుండానే స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేశారని నాగేశ్వరరావు వివరించారు.ఈ పరిస్థితుల్లో బిడ్డల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇప్పటికీ 20 రోజుల నుంచి రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ విదేశాల్లోని వారు సైతం రోడ్డుపైకి వచ్చి వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు గారికి మద్దతు తెలిపి, మళ్లీ ఆయన ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందని నాగేశ్వరరావు తెలిపారు.

జగనన్న సురక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - కావలి: స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోజోరుగా పాల్గొంటున్నారు. మంగళవారం ఎమ్మెల్యే దగదర్తి మండలం చెన్నూరులో శాసనసభ్యుడు పర్యటించి గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను ఆరా తీసారు. అలాగే ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి ఆముదాల దిన్నె గ్రామంలో పర్యటించి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ప్రతి పేదవానికి ఆరోగ్యం సురక్షంగా ఉండాలని సి.యం జగన్ ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుంది. నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి గడప ముందుకు తీసుకువెళ్ళాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. కార్పోరేట్ వైద్యశాలకు వెళ్ళి వైద్యం పొందే స్తోమత లేని పేద కుటుంబాలకు జగనన్న ఆరోగ్య సురక్ష, శ్రీ రామ రక్షలా మారిందని కొందరు కొనియాడుతున్నారు. 7 రకాల వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వీలుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రూపుదిద్దుకుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెరువులో దిగి ఇద్దరు మృతి

విశాలాంధ్ర - ముత్తుకూరు: చెరువులో పడి మృతి చెందిన గేదె మృతదేహానికి ఉన్న ఇన్సూ రెన్స్ కమ్మను ఫోటో తీయడానికై దిగి ఇద్దరు వ్యక్తులు మరణించిన సంఘటన మంగళవారం సాయంత్రం ముత్తుకూరు పెద్ద చెరువులో జరిగింది. స్థానికుల కథనం మేరకు ముత్తుకూరు బీసీ కాలనీకి చెందిన మురళి 40, తన గేదే గత రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయి మంగళవారం ముత్తుకూరు పెద్ద చెరువులో మృతదేహంగా తేలిందని, దీంతో చనిపోయిన గేదె చెవి కమ్మను ఫోటో తీసుకుని చూపిస్తే ఇన్సూరెన్స్ వస్తుందని భావించి, తన మామ అయిన మామిడి పూడి కి చెందిన రావూరు బాబిరెడ్డి 50, మరో ఇద్దరు సుమన్, అన్వేష్ లతో కలిసి ముత్తుకూరు పెద్ద చెరువులో గేదె మృతదేహం ఉన్న చెరువుగట్టు వద్దకు చేరుకున్నారు. అయితే ముందుగా మృతులు బావిరెడ్డి, మురళి దిగి గేదె వద్దకు వెళుతూ చాలా లోతుగా ఉందని మిగిలిన ఇద్దరు వెనక్కి వెళ్ళిపోవాలని చేతులతో మునిగిపోతూ సంకేతాలు పంపడంతో వాళ్ళి ద్దరూ వెనుకకు వెళ్ళిపోయారని తెలిపారు. సాయంత్రం కావడంతో మృతదేహాలను బయటికి తీయడం ఇబ్బంది కావడంతో రాత్రి 7 గంటల వరకు మృతదేహాలను పోలీసులు బయటకు తీయలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, ఎస్సై శివకృష్ణారెడ్డిలు సంఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. అలాగే అక్కడ ఉన్న వర్షం అంతా సంఘటన ఎలా జరిగింది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. మామిడిపూడి సర్పంచ్ మస్తానమ్మకు సమాచారం అందడంతో వెంటనే ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల బంధువులతో జరిగిన సంఘటనని అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కళ్ళముందే తమ తమ వారు చనిపోవడంతో మృతుల బంధువులు అటు గ్రామంలోను, చెరువు వద్ద కన్నీరు మున్నీరయ్యారు. మురళికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాబిరెడ్డికి వివాహం కాలేదని వారు తెలిపారు. మృతదేహాలను బయటకు తీసి తదుపరి కార్యక్రమాలు చేపడతామని పోలీ సులు తెలిపారు. గేదె చనిపోయి రెండు రోజులు కావడంతో మృతదేహం తేలియాడుతూ కనబడుతుంది.

జెసియస్ కన్వీనర్లు గృహ సారథులు జగనన్న సైన్యం

మహిధరన్న సర్వ సైన్యాధ్యక్షులు జెసియస్ కన్వీనర్లు గృహ సారథులు

సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించే వారధులు గృహ సారథులు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం కన్వీనర్లు నమోదు చేసిన గృహ సారథులు వివరాలు సక్రమంగా వున్నది లేనిది పరిశీలించి తగిన సూచనలు జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ తెలియజేశారు. జగనన్న సైన్యం గృహ సారథులు కన్వీనర్లు అందరూ బాధ్యత వహించి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించే లక్ష్యంతో జె సి యస్ వ్యవస్థ ముందుకు వెళ్ళడం జరుగుతుంది అని తెలియజేశారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సచివాలయం నుంచి కన్వీనర్లు అందరూ గృహ సారథులకు మరియు వాలంటీర్లు కుటుంబ సభ్యులకు కూడా భీమా నమోదు చేయడం జరిగింది. సచివాలయం పరిధిలో ఉన్న క్లస్టర్ వారిగా భీమా నమోదు ప్రక్రియ సక్రమంగా నమోదు జరినదా లేదా అని జె సి యస్ కో ఆర్డినేటర్ పరిశీలించడం జరిగింది. కొన్ని సచివాలయం పరిధిలో వాలంటీర్లు క్లస్టర్ లలో జరిగిన తప్పులను సరిచేసి కన్వీనర్లు కు తగిన సూచనలు చేశారు. కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా భాహుల్యం లోకి బలంగా తీసుకుని వెళ్లేందుకు జె సి యస్ సైన్యం చిత్త శుద్ధిగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లమల్లివారితోట సచివాలయం కన్వీనర్ చనమాల కోటేశ్వరరావు కోటారెడ్డి నగర్-2 సచివాలయం కన్వీనర్ షేక్ రహీం ఉప్పు చెరువు సచివాలయం కన్వీనర్ పి.పరిశుద్ధరావు శ్రీరామ కాలనీ సచివాలయం కన్వీనర్ దేవరకొండ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వారి వారి సచివాలయంలో యింత వరకు జరిగిన జగనన్న సైన్యం భీమా నమోదు కార్యక్రమం సరిచూడడం జరిగినది.